వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 23 జూలై 2025

ఐదుగురు జైలు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు..

కడప జూలై 22 ప్రభాతవార్త:

కడప జిల్లా కేంద్ర కర్మాగారంలో ఐదుగురు జైలు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడింది. జైలర్ అప్పారావు, డిప్యూటీ సూపరిండెంట్ కమలాకర్ తో పాటు, మరో ముగ్గురు జైలు వార్డర్లను ఉన్నంత అధికారులు సస్పెండ్ చేశారు. ఈ మేరకు జైలు శాఖ డీజీ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. జైలులో ఖైదీలకు సెల్ ఫోన్లు సరఫరా చేస్తున్నారని వీరిపై ఆరోపణలు వచ్చాయి. జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఎర్రచందనం స్మగ్లర్లకు మొబైల్ ఫోన్లు అందిస్తున్నా రన్న అభియోగాలపై గత నాలుగు రోజులుగా జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ విచారణ జరిపారు. ఆయన ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా ఈ చర్యలు చేపట్టారు.

ఆషాడమాసం ఉత్సవం లోభాగంగా: నాలుగోవ మంగళవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణ లో దుర్గమ్మ దర్శనం . ఓం శ్రీ కనక దుర్గాదేవి నమః శ్రీ కనకదుర్గాదేవి ఆలయం బద్వేల్

హంద్రీనీవ సుజల స్రవంతి ప్రాజెక్టు

తెలుగుదేశం పార్టీ మానస పుత్రిక

రాజంపేట, జూలై 22 ప్రభాతవార్త

వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రూపకల్పన చేసిన హంద్రీనీవా సుజల స్రవంతి తెలుగుదేశం పార్టీ మానస పుత్రిక అని పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. హంద్రీనీవ సుజల స్రవంతి ప్రాజెక్టును పనులను ప్రారంభించింది చంద్రబాబే పూర్తి చేసేది ఆయనే అన్నారు. మంగళవారం అన్న కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ రైతాంగానికి ఉపయోగపడేలా ఫేజ్ 1,ఫేజ్2 రూపొందించారన్నారు. ఉమ్మడి రాష్ట్రం లో 13 635 కోట్లకు అనుమతులు ఇచ్చారని తెలిపారు. జగన్ రెడ్డి హయాంలో 5 ఏళ్లలో 515 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. జగన్ హయాంలో బిల్లులు రాక పనులు ఆగిపోయాయని గుర్తు చేశారు. జీవో నెంబర్ 30 ద్వారా దోచుకునే ప్రయత్నాలు సాగించారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో 3873 కోట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదిక పనులు చేయిస్తూ ఉందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమలోని నాలుగు జిల్లాలకు 6,02,500 ఎకరాలకు సాగునీరు లభిస్తుందన్నారు.81 మండలాలలో 33 లక్షల మందికి తాగునీరు అందే అవకాశం ఉందన్నారు. 2014 నుండి 19 వరకు 12,441 కోట్లు ఖర్చు చేస్తే వైసిపి హయాంలో కేవలం 2011 కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. రాయలసీమను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. అబద్దాలు చెప్పడం, ప్రజలను మభ్య పెట్టడమే జగన్ రెడ్డి కి వెన్నతో పెట్టిన విద్య అని మండిపడ్డారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి ఎవరు ఏమి చేశారో స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని చెప్పారు.కూటమి ప్రభుత్వంలోనే చంద్రబాబు సారథ్యంలో పూర్తి చేసి అందరికీ ప్రజలందరికీ మేలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి, ముళ్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, దాసరి కళాధర్, కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పరశురాం నాయుడు, సిద్ధిక్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

మోడల్స్కూల్ ఆకస్మిక తనిఖీ

కురబలకోట, జులై 22 ప్రభాతవార్త :

కురబలకోట మండలంలోని మోడల్ స్కూల్, హాస్టల్‌ను జాయింట్ కలెక్టర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రికార్డులను పరిశీలించి, హాస్టల్‌లో విద్యార్థులకు ఒడ్డిస్తున్న వంటలను పరిశీలించారు. స్కూల్ లోని విద్యార్థులకు భోజనం విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ నిక్కచ్చిగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా ఎప్పటి కప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దనాంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.

వంట నాణ్యతను పరిశీలిస్తున్న దృశ్యం

సీఎంను కలిసిన గొల్లపూటి శివ

రాజంపేట,జూలై 22 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర సచివాలయంలో మంగళవారం అన్నమయ్య జిల్లా కమ్మ సంఘం అధ్యక్షుడు గొల్లపూటి శివన్నారాయణ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజంపేట నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయాల గురించి సిఎంకు వివరించారు. అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని సీఎంకు తెలియజేశారు.

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో అన్నప్రసాదాలు

అమలుకు 4.35 కోట్ల నిధులు కేటాయించిన టిటిడి... అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక అభివృద్ధికి కార్యాచరణ

రాజంపేట, జూలై 22 ప్రభాతవార్త

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో నిరంతరాయంగా భక్తులకు ఉచితంగా అన్నప్రసాదాలు అందజేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఉచిత అన్న ప్రసాదాల కార్యక్రమం చేపట్టేందుకు అవసరమైన 4.35 కోట్ల నిధులు కేటాయించినట్లు టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్, ఈవో జె.శ్యామలరావుతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, టీటీడీ ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయాలను వివరించారు. పదకవితా పితామహుడు అన్నమయ్య జన్మించిన తాళ్లపాకలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం నిపుణులతో కార్యాచరణ ప్రణాళిక రూపొందిచాలని నిర్ణయం తీసుకున్నారు. ఒంటిమిట్టలో ఉచిత అన్న ప్రసాద నిర్ణయం పట్ల హర్షం శ్రీరామ ఎత్తిపోతల పథకం పుణ్య నిర్మాణానికి నిధులు ఒంటిమిట్టలో శాశ్వత అన్నదాన పథక నిర్వహణకు టిటిడి పాలకు మండలిలో 4.35 కోట్లు కేటాయించడం శుభపరిణామమని రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఒంటిమిట్ట మండల ప్రజల తరపున టీటీడీ పాలక మండలి కి ధన్యవాదాలు తెలియజేసారు. అయితే పాలకవర్గ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏప్రిల్ నెల 11 తేదీన ఒంటిమిట్టలో జరిగిన శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒంటిమిట్ట చెరువుకు నీరు అందించే ఇనుప పైపు నిర్మాణానికి టీటీడీ ద్వారా 12 కోట్ల రూపాయలు మంజూరు చేయించి శాశ్వత ప్రాతిపదికన ఒంటిమిట్ట చెరువుకు నీటి సరఫరా చేస్తామని ప్రకటించడంపై తిన్నాం తీసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటిమిట్ట చెరువు పై బోర్డు తన విధాన నిర్ణయాన్ని ప్రకటించకపోవడం పట్ల ఈ మండలంలోని రైతన్న లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. తక్షణం సీఎం చంద్రబాబు ఒంటిమిట్ట మండల రైతాంగానికి చేసిన వాగ్దానాన్ని టిటిడి బోర్డు పాలకమండలి వెంటనే ఆమోదించి 12 కోట్ల రూపాయలను విడుదల చేయాలని ఒంటిమిట్ట మండలం రైతంగం తరపున టిటిడి పాలకమండలి చైర్మన్ బిఆర్ నాయుడుకు విజ్ఞప్తి చేశారు.

ఒంటిమిట్టలో ఇక భక్తులకు ఉచిత అన్న ప్రసాదం

అభివృద్ధి పనులకు

నిధులు మంజూరు చేయండి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

ప్రొద్దుటూరు జూలై 22 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసిన ఆయన ప్రొద్దుటూరు అభివృద్ధి పనులపై చర్చించారు ప్రధానంగా రోడ్ల విస్తరణ డ్రైనేజీ వ్యవస్థ కూరగాయల మార్కెట్ నిర్మాణం కుందు పెన్నా వరద కాలువ మరియు అపెరల్ పార్క్ తదితర అంశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించారు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు ఈ సమావేశంలో జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్‌రెడ్డి టిడిపి నాయకులు ధనియాల రాఘవరెడ్డిలు పాల్గొన్నారు.

రూ.లక్ష కోట్ల అవినీతి..

తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్..

కడప కార్పొరేషన్ జూలై 22 ప్రభాతవార్త:

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలలో రూ.14.50 లక్షల కోట్ల లు నాన్ పెర్ఫార్మింగ్ అసెట్ (ఎన్ పి ఏ) బ్యాంకుల ద్వారా రుణమాఫీ చేసిందని, అందులో పది శాతం కమిషన్ తీసుకుని లక్ష కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ ఆరోపించారు. సోమవారం కడప వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో, ఎవరెవరికి ఎంత రుణమాఫీ చేశారో వివరాలతో కూడిన జాబితాను వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. లక్ష కోట్ల రూపాయల అవినీతిపై సిబిఐ, ఈడి ద్వారా విచారణ జరిపించాలన్నారు. అమరావతిలో నీటిపై చంద్రబాబు నాయుడు రాజధాని నిర్మిస్తున్నారని ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. అమరావతిలో ఎక్కడ తనకు దేవతలు కనిపించడం లేదని, కర్ర తుమ్మ చెట్లు మాత్రమే కనిపిస్తున్నాయన్నారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం లేదన్నారు. రాజధాని విషయంలో రాష్ట్రంలోని 20 జిల్లాల ప్రజల్లో అసంతృప్తి ఉందన్నారు. రాజధాని విషయంలో పునరాలోచించుకోవాలన్నారు. రాయలసీమలో రూ.25 వేల కోట్లు ఖర్చు చేస్తే 25 లక్షల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేశాక గోదావరి నీళ్లు, బనకచర్ల గురించి ఆలోచిస్తే బాగుంటుందన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :

పిజిఆర్ఎస్‌లో ప్రజలు విన్నవించిన సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి, కార్యాలయ సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకొన్నారు. రికార్డురూము పరిశీలించి పలు దస్త్రాలను తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా మండలంలో నిర్వహించిన రీ సర్వే, రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలపై అందిన అర్జీలను త్వరగా పరిష్కరించాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని అర్జీలు పరిష్కరించారు అన్నా విషయాన్ని అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు క్షేత్రస్థాయిలో విఆర్ ఓలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడైనా కబ్జాకు గురైతే సంబధింత రెవెన్యూ అధికారులపైనే వేటు ఉంటుందన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో కూడా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ నిక్కచ్చిగా వ్యవహరించాలన్నారు. ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటి కప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్, ఏడి సర్వేయర్ భరత్‌కుమార్, తహశీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి, ఆర్ఐ బాలసుబ్రమణ్యం, మండల సర్వేయర్లు, విఆర్ఓ, విఆర్ఏలు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

పులివెందులలో పోలేరమ్మ గుడి.. మసీదు వివాదం

పులివెందుల, జూలై 22, ప్రభాత వార్త:

పులివెందుల పట్టణంలోని గుంత బజార్ నందు ఉన్నటువంటి మసీదు వద్ద ప్రాచీన కాలం నుంచి వెలిసిన పోలేపల్లి పోలేరమ్మ గుడి అలాగే పక్కనే ఉన్న మసీదు గోడ విషయమై ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. గతంలో ఈ గుడి వద్ద పూజలు చేయవద్దంటూ ఓ వర్గం వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఎన్నో వందల సంవత్సరాల నుంచి ఇక్కడ ఆలయం ఉందని తమకు అడ్డు చెప్పవద్దని మరో వర్గం వారు గతంలో వివరించి ఉన్నారు. అప్పట్లో ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్ళింది. పోలీసులు ఈ వివాద విషయ మై ఇరు వర్గాల వారికి సర్ది చెప్పి పంపారు .తాజాగా పోలేపల్లి పోలేరమ్మ గుడి ప్రాంగణం విషయమై మరోమారు ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. అక్కడ ఒక శూల్నా గుడి ముంగిట ఉండేది. అయితే దానిని ఎవరో తీసివేయడంతో తిరిగి శూలాన్ని ఏర్పాటు చేస్తుంటే ఒక వర్గం వారు అడ్డుకున్నారు. దీంతో ఇరువు వర్గాల వారు ఆ ప్రాంత్త లో మోహరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారందరినీ పోలీస్ స్టేషన్కు పిలిపించారు. దీంతో డిఎస్పి మురళి నాయక్ పోలీస్ స్టేషన్లో ఇరు వర్గాలను పిలిపించి చర్చలు జరిపారు. అనంతరం అక్కడ నుంచి పోలేరమ్మ గుడి ప్రాంతానికి చేరుకొని ఆ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక వర్గం వారు మాట్లాడుతూ గతంలో వందల సంవత్సరాల క్రితం మసీదు కన్నా ముందే ఆలయం ఉన్నదని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం గుడిని కుల్చివేశారని అనంతరం మసీదును నిర్మించారని తెలిపారు. అంతేకాక ఈ వివాద విషయమై సర్వే చేస్తే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని వారు వివరించారు. మరో వర్గం వారు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కాకపోతే తాము గుడి ముంగట గదులు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని వారు పేర్కొంటున్నారు. దీంతో డిఎస్పి మురళి నాయక్ ఈ సమస్యపై రెవెన్యూ అధికారులు వచ్చి సర్వే చేయించి ఈ సమస్యకు పరిష్కారం చూపుతారని ఇరూ వర్గాల వారికి తెలియజేశారు. బుధవారం ఆర్డిఓ ఎంఆర్ఓ సమక్షంలో సర్వే చేసి ఈ సమస్యను పరిష్కరిస్తామని డిఎస్పి మురళి నాయక్ తెలియజేయడంతో ఇరు వర్గాలవారు వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వంగల శశిభూషణ్ రెడ్డి, రాష్ట్ర బిజెపి సాంస్కృతిక విభాగ కన్వీనర్ భాను ప్రకాష్, జై హిందుస్థాన్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి హిందూ జేఏసీ నాయకులు కుప్పాల శ్రీనివాసరెడ్డి మాజీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ వెంకటసుబ్బయ్య, బ్యాటరీ ప్రసాద్, చెన్నారెడ్డి , మురళీమోహన్, వాజ్పేయి, విశ్వహిందూ బజరంగ్దళ్ నాయకులు సర్వేస్వర రెడ్డి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మరొక వర్గం నుంచి మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీస్, కౌన్సిలర్ ఖాదర్బాషా, కలందర్ మత పెద్దలు ఉన్నారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ చాంద్బాషా, ట్రాఫిక్ సిఐ హాజీవల్లి ,ఎస్ఐ నారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇరు వర్గాలతో మాట్లాడుతున్న డీఎస్పీ , సిఐలు

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

పులివెందుల,జూలై 22, ప్రభాత వార్త:

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు వలనే సాధ్యం అని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అన్ని వర్గాలకు ఆపాదించి సర్వోతోముఖాభివృద్ధి వైపు నడిపించే ఆధునిక దార్శనికుడు చంద్రబాబు నాయుడు అని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీలోని చిన్న కొండా రెడ్డి కాలానిలో మంగళవారం మారెడ్డి రవీంద్రనాథరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన బీటెక్ రవిని స్థానిక తెదేపా నేతలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పులివెందుల మున్సిపాలిటీ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల నుండి ప్రభుత్వంపై మద్దతు లభించింది.అన్ని పథకాలు అందుతున్నాయి మేము సంతృప్తిగా ఉన్నామని సంతృప్తి ఆయనకు తెలిపారు.స్థానికులు కొంత మంది వారి సమస్యలను ఆయనకి తెలిపగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా,టీడీపీ నాయకులు నల్లగారి భాస్కర్ రెడ్డి, ఉలిమెళ్ళ బాబు రెడ్డి, పెద్దరంగాపురం విష్ణువర్ధన్ రెడ్డి, తొండూరు మల్లికార్జున్‌రెడ్డి, సిద్దయ్య, అమర్, నాగరాజు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలను దోపిడీ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

బద్వేల్, జులై 22, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కన్నులతో అధిక ధరలతో ప్రజలను దోచుకుంటు న్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. మంగళవారం సిపిఐ జిల్లా 25వ మహాసభలు బద్వేలు పట్టణంలో మార్కెట్ యార్డ్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద జరిగిన బహిరంగ సభ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన జరిగిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఎన్ డి ఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రజలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలేదని కేవలం కార్పొరేటు వ్యక్తులు వ్యక్తులు మాత్రమే అభివృద్ధి చెందుతున్నాయన్నారు . దక్షిణ భారతదేశంలో మత గొడవలు పెట్టేందుకు పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రయత్నం చేస్తున్నాడని దుయ్యబడ్డారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కాషాయం సనాతన ధర్మం అంటూ ప్రజల మధ్య మతతత్వ గొడవలు పెట్టేందుకు సిద్ధమయ్యారూ తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం చేసినది సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం లేదన్నారు .స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని గత ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన చంద్రబాబు ,లోకేష్ అధికారం రాగానే ఆదానికి అమ్ముడుపోయి స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆదానే స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగిస్తే ప్రజలు చీకట్లో మగ్గాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు శివారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ , ఎల్ నాగ సుబ్బారెడ్డి ఎస్ వెంకటసుబ్బయ్య రామయ్య వెంకటశివ బాదుల్లా భాగ్యలక్ష్మి విజయలక్ష్మి సుబ్రహ్మణ్యం వేణుగోపాల్ చంద్రశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి మస్తాన్ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ వెంకటరమణ పెంచలయ్య విజయమ్మ నాగేష్ నరసింహ రవి కేశవ మరియు బద్వేల్ నియోజకవర్గంలోని శాఖ కార్యదర్శులు కౌన్సిల్ సభ్యులు పెద్ద ఎత్తున ప్రజానీకం పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

చిట్వేలి,జూలై 22, ప్రభాతవార్త:

స్థానిక శ్రీ సాయి వికాస్ పాఠశాల నందు మంగళవారం 2024, 25 విద్యా సంవత్సరంలో గత ఏడాది కంటే అత్యధిక మార్కులు సాధించి మండలంలో ముందంజలో నిలిచిన తమ ముగ్గురు విద్యార్థులు యు.జోష్విత, కె.సిరి, యస్.మస్తాన్ లకు ఒక్కొక్కరికి 30 వేల నగదును ప్రోత్సాహక బహుమతులుగా అందించి, ఉన్నత స్థితికి చేరాలని కరెస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య సూచించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ పాఠశాలలో పిల్లల్లో చదువు పట్ల ప్రేరణను కలిగించే విధంగా పోటీ తత్వాన్ని ఏర్పరుస్తూ అత్యున్నత ఫలితాలను సాధించేందుకు ఈ ప్రోత్సాహక బహుమతులను ఇస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు పోటీ పరీక్షలకు తగ్గట్టు ఐఐటీ తరహా విద్యను బోధిస్తున్నామని సంతోషం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన వైకాపా నాయకులు


మంత్రిని కలిసిన నాయకులు

మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మదనపల్లె నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, నాయకులు మంగళవారం తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి వైకాపా బలోపేతంపై పలు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో వైఫల్యం చెందిన విధానాలు, ఎన్నికల హామీలు విస్మరించడం, ప్రజా వ్యతిరేక విధానాలపైన గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేసినట్లు తెలిపారు. ఇటీవల లిక్కర్ స్కామ్ కేసులో అక్రమంగా అరెస్టు అయిన ఎంపి మిథున్‌రెడ్డిని బేషరత్తుగా ప్రభుత్వం విడుదల చేయాలని వైకాపా నాయకులు డిమాండ్ చేశారు. రాజకీయ కక్షతో కేసులు నమోదు చేస్తే సహించం అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు మల్లికార్జునరెడ్డి, కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

నూతన డీన్, ప్రిన్సిపాల్ నియామకం

కురబలకోట, జులై 22 ప్రభాతవార్త :

నూతన డీన్, ప్రిన్సిపాల్‌గా నియామకం

కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న గోల్డెన్‌వ్యాలీ విద్యాసంస్థలో నూతన ప్రిన్సిపాల్, అకాడమిక్ డీన్‌లను నియామకం చేసినట్లు మంగళవారం విద్యా సంస్థల ఛైర్మెన్ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి దిశగా మలిచేందుకు 17ఏళ్ళు అనుభవం కలిగిన మెకానికల్‌లో రీసెర్చ్ పిహెచ్‌డి పట్టాను పొందిన డాక్టర్ హెచ్‌ఎస్.మనోహర్‌ను ప్రిన్సిపాల్‌గా, 11సంవత్సరాలు టీచింగ్ అనుభవం కలిగిన రీసెర్చ్ అద్యాపకురాలు సివిల్ రంగంలో అర్కిటెక్ టెక్నాలజీలో పిహెచ్‌నడి పట్టాను సాధించిన డాక్టర్ సహన రంగనాథ్‌ను డీన్‌గా నియమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో గోల్డన్‌వ్యాలీ విద్యాసంస్థలు అభివృద్ధిద దిశగా పయనించనున్నట్లు పేర్కొన్నారు.

కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత, ఇచ్చింది గోరంత

వేంపల్లె: జూలై 22 (ప్రభాత వార్త):

కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం ప్రకారం నవ్యాంధ్రకు ఇవ్వాల్సింది కొండంత వుండగా ఇచ్చింది గోరంత మాత్రమే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. మంగళవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా కు కేంద్రం లోని మోడీ ప్రభుత్వం పంగనామాలు పెట్టింది. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ తరహా ప్రత్యేక ప్యాకేజీకి కి తిలోదకాలిచ్చింది. జాతీయ ప్రాజెక్టు పోలవరం నత్త నడకన సాగుతోంది. రాజధాని నిర్మాణానికి కేంద్ర గ్రాంట్ రూపంలో నిధులు ఇవ్వడం లేదు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం నిర్మాణం కాలేదు. మోడీ ప్రభుత్వం మోసగారీతనం, ప్రాంతీయ పార్టీల చేతగాని తనం ఇందుకు కారణాలు అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ఉంటే ఇవన్నీ ఎప్పుడో పూర్తి అయి ఉండేవి. సీమాంధ్ర స్వర్ణాంధ్ర అయి వుండేది. టిడిపి మద్దతు పై ఆధారపడి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రస్తుతం మనుగడ సాగిస్తూ ఉంది కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి పైన పేర్కొన్న వాటిని సాధించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలి

సివిల్ సప్లై గోదాం వద్ద కమాలీలు నిరసన

పీలేరు జూలై 22 ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లయిస్ పాయింట్లలో పనిచేస్తున్న హమాలీలకు ఇరవై రోజులు దాటినా ఇంతవరకు జీతం చెల్లించలేదని.యూనిఫాం కుట్టు కూలి ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ కోరారు. సివిల్ సప్లయిస్ హమాలీలకు ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం పీలేరు సివిల్ సప్లయిస్ పాయింట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లయిస్ హమాలీ కార్మికులకు ప్రతి నెలా జీతాలు చెల్లించడంలో ఆలస్యం జరుగుతున్నదని, సివిల్ సప్లయిస్ డీటీలు మూడవ తేదీ లోపు బిల్లులు పెట్టాలని కోరారు డిటీలు బిల్లులు ఆలస్యగా పెట్టడం కారణంగానే జీతాలు చెల్లించడంలో ఆలస్యం జరుగుతున్న దన్నారు. మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని పలు దఫాలుగా సివిల్ సప్లయిస్ డిఎంకు తెలియజేసిననా ఆలస్యం జరుగుతూనే ఉందని ఆరోపించారు. రెండు నెలల క్రితం తిరుపతి జిల్లా ఏర్పేడు సివిల్ సప్లయిస్ పాయింట్లో పనిచేసిన సన్న బియ్యం ప్యాకింగ్, మరియు లోడింగ్ చేసిన కూలి డబ్బులు ఇవ్వాలని కోరారు యూనిఫాం కుట్టు కూలి ఇవ్వాలని, లారీ మామూలే 11 సంవత్సరాలుగా పెంచలేదని, తక్షణమే లారీ మామూలు పెంచాలని కోరారు. పాయింట్లో త్రాగునీరు బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు,సిద్ది రాజ, సుబ్రమణ్యం, మునిరత్నం,రత్నయ్య, కృష్ణయ్య, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

ఈఈగా విజయ్ కుమార్ రెడ్డి

కడప కార్పొరేషన్ జూలై 22 ప్రభాతవార్త:

కడప నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఈ ఈ నారాయణస్వామి బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఈ ఈగ విజయ్ కుమార్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. విజయ్ కుమార్ రెడ్డి కడప మున్సిపాలిటీలో విధులలో చేరి వర్క్ ఇన్స్పెక్టర్‌గా, ఏఈగా విధులు నిర్వహిస్తూ ట్రాన్స్ఫర్ పై తిరుపతిలో విధులు నిర్వహిస్తూ అక్కడే డిఈగా పదోన్నతి పొందారు. అక్కడి నుండి ఎమ్మిగనూరు, ప్రొద్దుటూరు, నగిరి, చిత్తూరు, పలమనేరు, మద నపల్లి, తిరుపతి, కళ్యాణదుర్గంలలో పనిచేసే.. డిఈగా కూడాలో పనిచేస్తూ కడప నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈయన గతంలో కడప మున్సిపాలిటీ నుండి విధులు నిర్వహిస్తున్నందున కడప నగరం అన్ని విధాల తెలిసిన వ్యక్తి అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

బదిలీపై వెళ్లిన సిబ్బందికి సన్మానం

పెండ్లిమర్రి, జులై 22, ప్రభాతవార్త:

మండలంలోని పెండ్లిమర్రి సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది మంగళవారం బదిలీ అయిన వారికి ఘన సన్మానం నిర్వహించారు. హార్టికల్చర్ అసిస్టెంట్ వసంత, వెల్ఫేర్ అసిస్టెంట్ జయలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ రుక్సానా, ఏఎన్ఎం ప్రవీణ, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్‌లు బదిలీ కావడంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు గత 5 సంవత్సరాలుగా తోటి సిబ్బంది సహకరించారని తమ విధులు కూడా సక్రమంగా నిర్వహించి ప్రజలకు సేవలందించడం జరిగిందన్నారు. బదిలీ కావడం చాలా బాధగా ఉందని అక్కడ కూడా విధులు బాధ్యతగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెర్లోపల్లె సర్పంచ్ గంగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మిపతి, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు తగదు

గాలివీడు, జులై 22(ప్రభాతవార్త):

రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని టీడీపీ నాయకులు కసిరెడ్డి వెంకటశివారెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఓ మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిని కనీస గౌరవం లేకుండా రౌడీలు, గూండాలు అంటూ నోరు పారేసుకుంటూ మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి తన స్థాయి ఏంటో నిరూపించుకున్నారన్నారు. టీడీపీ పెట్టిన భిక్షతో పదవులు అనుభవించి తన స్వలాభం కోసం వైకాపా పార్టీ పంచన చేరి నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. తనకు రాజకీయ భిక్ష పెట్టిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి ఆయనకు లేదని ఎద్దేవా చేశారు. మరోసారి మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ విమర్శిస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

గాలివీడు, జులై 22(ప్రభాతవార్త):

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడవడిక కలిగిన రౌడీషీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీషీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకున్న డిసిసి బ్యాంక్ ఛైర్మన్

బద్వేలు అర్బన్, జూలై 22, ప్రభాతవార్త

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అట్లూరు మండలం రెడ్డిపల్లె గ్రామములో మంగళవారం కడప జిల్లా డీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వివరించడం జరిగింది. అలాగే ప్రజల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ విద్యుత్ ఉద్యోగి మృతి

పీలేరు జూలై 22 ప్రభాతవార్త :

పీలేరు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ విద్యుత్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మంగళవారం మృతుడి బంధువుల కథనం మేరకు సంఘటనా వివరాలు ఇలా ఉన్నాయి. పీలేరు నియోజకవర్గం పరిధిలోని కెవి పల్లెకు చెందిన ఖాదర్ ఖాన్ (46) పీలేరు విద్యుత్తు శాఖలో డ్రైవరుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను రెండు రోజుల క్రితం పీలేరు పట్టణం, మల్లెలవారి వీధిలోని ఓ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లాడు. అక్కడ వైద్య పరీక్షల అనంతరం వైద్యుల సలహా మేరకు సోమవారం స్థానిక తిరుపతి రోడ్డులోని ఓ ఆసుపత్రిలో చేరాడు. అక్కడతనికి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు మూత్ర పిండాల్లో రాళ్లు ఉన్నట్లు ధ్రువీకరించి, రోగికి లేజర్ చికిత్స అందించారు. చికిత్స అనంతరం బాధితుడికి కడుపు ఉబ్బరంగా ఉందంటూ బంధువులు వైద్యులకు చెప్పారని తెలిసింది. ఆ తర్వాత బాధితుడికి ఏ అనారోగ్య సమస్య తోడైందో తెలియదు. కానీ మంగళవారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న మృతుడి బంధువులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకున్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఖాదర్ ఖాన్ మృతి చెందాడంటూ వారు ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడి శాంతింపజేశారు. మృతుడి బందువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ విషయంలో ఆసుపత్రి నిర్వాహకుడు మాట్లాడుతూ బాధితుడికి లేజర్ చికిత్స అందించి మూత్రపిండాల్లోని రాళ్లను కరిగించామన్నారు. చికిత్స జరిగిన తర్వాత ఒక రోజంతా రోగి ఆరోగ్యంగా నే ఉన్నారని ఇంతలోనే మృతి చెందడం బాధాకరమన్నారు. ఇందులో మా నిర్లక్ష్యం ఏమీ లేదని తెలిపారు.

కొండపేట చెరువుకు కేసీ కెనాల్ నీరు...

ఖాజీపేట, జూలై 22, ప్రభాతవార్త:

ఖాజీపేట మండల పరిధిలో కొండపేట కెనాల్‌కు చివరి ఆయకట్టైన కొండపేట చెరువుకు మంగళవారం నుంచి నీటిని నింపుతున్నట్లు కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు రెడ్యం రవీంద్రా రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా రవీంద్రా రెడ్డి మాట్లా డుతూ కేసీ కెనాల్ ఆయకట్టు పరిధిలోని కొండపేట చెరువు, దుంపలగట్టు చెరువు, రావులపల్లి చెరువు, చెముళ్లపల్లి చెరువులను కేసీ కెనాల్ నీటితో నింప నున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు కాల్వ పరిధిలో ఉన్న చిన్న చిన్న మరమ్మత్తులు అన్ని పూర్తి చేస్తున్నామన్నారు. కాలు వకు అడ్డుగా ఉన్న కంపచెట్లను తొలగించడం, పూడిక పనులు తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తుతం వస్తున్న నీటితో ముందుగా కొండపేట చెరువు, దుం పలగట్టు చెరువులు నింపుతున్నామన్నారు. అనంతరం చెములపల్లె చెరువు, రావులపల్లె చెరువుకు నీరు నింపుతున్నట్లు తెలిపారు. ప్రధాన కాలువ నుంచి చెరువుకు వచ్చే చిన్న కాలువలు సైతం పూర్తి స్థాయిలో త్వరలో మరమ్మత్తులు చేస్తామని తెలిపారు. అందుకు సంబంధించి

సీసనల్ వ్యాధుల నియంత్రణలో విద్యార్థుల పాత్ర కీలకం

అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కె.వి.పల్లి జూలై 22 ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలంలో వ్యాధుల నియంత్రణ లో విద్యార్థుల పాత్ర కీలకమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. మండలం లోని చింతపర్తి పి. హెచ్. సి. పరిధిలోని గండ బోయన పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్. ఎమ్. రెడ్డి మోహన్ ఆధ్వర్యంలో కాలనుగుణ వ్యాధుల అవగాహనా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ కాలాను గుణంగా వ్యాప్తి చెందే డెంగీ, మలేరియా, అతిసారా, స్వైన్ ఫ్లూ,కళ్ళ కలగ వంటి జబ్బులపై అవగాహన కల్పించి కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు త్రాగు నీటిని కాచి చల్లార్చి త్రాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరాలు వస్తే ప్రభుత్వ అస్పత్రులకు రావాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరైనా పొగ, మద్యం త్రాగువారు ఉంటే మరియు షుగర్ రోగులు ఉంటే తప్పనిసరిగా గళ్ళ పరీక్షలు చేయించుకోమని చెప్పాలాన్నారు. విద్యార్థులకు చేతుల శుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హెచ్. ఎమ్ రెడ్డి మోహన్, ఉపాధ్యాయ బృందం, ఆశాకార్యకర్త నీలావతి, పాల్గొన్నారు.

సిబ్యాల క్రొత్త బ్రిడ్జిని పూర్తిచేయాలని నిరసన

సుండుపల్లె, జులై 22, ప్రభాతవార్త:

సిబ్యాల సమీపంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుండుపల్లె మండల నివాసి గాజుల భాస్కర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి బ్రిడ్జి వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాయచోటి సుండుపల్లి, పింఛా, రాయవరం వంటి ప్రాంతాలకు ప్రజలు పెద్ద ఎత్తున ఈ బ్రిడ్జ్ ద్వారా ప్రయాణం సాగిస్తున్నారని బ్రిడ్జి శిధిలావస్థ కారణంగా వాహనాలు ప్రయాణించే వారు తమ ప్రాణాలను అరచేతులో పెట్టుకొని ప్రయాణిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి ఈ బ్రిడ్జి పైన దృష్టి పెట్టి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి రాబోయే రోజుల్లో ప్రమాదాలు జరగాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సల్మాన్, మన్సూర్ అలీ ఖాన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షతగాత్రుడిని కాపాడిన కానిస్టేబుల్

కలికిరి, జులై 22, ప్రభాతవార్త:

కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుడిని కలికిరి పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ ఎల్.రాజా సైనిక్ స్కూలు సెక్యూరిటీ గార్డు ప్రభాకర్ కాపాడడంతో ప్రాణాపాయం నుంచి బయట పడ్డాడు. సంబేపల్లె మండలం దేవపట్లకు చెందిన దేవేంద్ర (50) తన ద్విచక్ర వాహనంలో కలికిరికి రావడం జరిగింది. సైనిక్ స్కూలు సమీపానికి రాగా అతనికి మూర్ఛ రావడంతో తన వాహనం అదుపు తప్పి కల్వర్టును ఢీకొని కింద పడ్డాడు. ఆ సమయంలో వాకింగ్ వెళ్తున్న కానిస్టేబుల్ రాజా చూసి స్పందించి 108కు సమాచారం అందించి అతన్ని కలికిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. రక్తగాయాలకు గురైన దేవేంద్రను సకాలంలో కానిస్టేబుల్ స్పందించి చికిత్స అందించడంతో ప్రాణాపాయం తప్పింది. దీంతో స్థానికులు, ప్రజా ప్రతినిధులు, బాధితుని కుటుంబసభ్యులు కానిస్టేబుల్, సెక్యూరిటీగార్డును అభినందించారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

కలికిరి, జులై 22, ప్రభాతవార్త:

మండలంలోని నగిరిపల్లెలో పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని మండలాల నుంచి బాధితులు వివిధ రకాలుగా అనారోగ్యంతో బాధపడుతూ అదే విధంగా ప్రమాదాలకు గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎమ్మెల్యే సీఎం సహాయ నిధికి సిఫార్సు చేశారు. దీంతో 40 మంది బాధితులకు రూ. 36లక్షల చెక్కులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు మార్కెట్ యార్డు ఛైర్మన్ పురం రామ్మూర్తి, రాజంపేట టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, వాల్మీకిపురం మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, వాల్మీకిపురం టీడీపీ మండలాధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు సమస్యలపై పార్లమెంట్ అధ్యక్షుడు వినతి

టి సుండుపల్లి, జూలై 22, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ మరియు మండల బిజెపి నాయకులు కలసి జిల్లా పార్లమెంటు అధ్యక్షులు సాయి లోకేష్ ను రాజంపేట బిజెపి కార్యాలయం నందు మంగళవారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది. వాటిలో మొదటిగా అగ్రహారం నుండి బలిజపల్లి మరియు సామిసేనిగడ్డ రహదారి పనులు పై పంచాయతి రాజ్ ఏఈ తో మాట్లాడడం జరిగింది. మండలంలోని డ్రైనేజీ వ్యవస్థ కెనరా బ్యాంక్ వద్ద నీరు చేరి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పై సంభధిత అధికారుల తో మాట్లాడి సుండుపల్లి రాయచోటి రహదారి పనులు పూర్తి చేసే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లే విధంగా సంభంధిత అధికారుల తో డి డి ఆర్ సి మీటింగ్ నందు కలెక్టర్ మరియు ఇన్చార్జ్ లతో చర్చించుటకు అందరూ కలసి సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కలవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో, మండల మాజి అధ్యక్షులు నాగరాజు, సీనియర్ నాయకులు, సుబ్బరాజు, గోపాలరాజు, సుబ్బరామరాజు, వెంకట్రామ రాజు, యువ నాయకులు శివసంకర్. జిల్లా సీనియర్ నాయకులు సురేష్ రాజు పాల్గొన్నారు.

అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు దిట్ట

దువ్వూరు, జూలై 22, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని వాటిని నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మైదుకూరు మాసీ శాసనసభ్యుడు ఎస్.రఘురామి రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని వైకాపా తరపున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్డఉతూ సూపర్ సిక్స్ అంటూ ప్రచారం చేసుకొని వాటిని అమలు చేయకపోవడం దారుణం అన్నారు. అపధ్దాలు చెప్పడంలో చంద్రబాబు నాయుడు దిట్ట అన్నారు. జగన్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వచ్చేవని ప్రస్తుతం రావడం లేదన్నారు. గతంలో రేషన్ బియ్యం ఇంటింటికి ఇస్తూ ఉండగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం మధ్యం ఇంటింటికి సరఫరా చేస్తుందని విమర్శించారు. ప్రతి గ్రామంలో బెల్టు షాపులు విచ్చలవిడిగా ఉన్నాయన్నారు. రైతులకు పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర పథకాలు 14నెలలు అయినా అందలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 60వేల కోట్లు అప్పు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, గోపిరెడ్డి బాబు, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధ్యం సీసాలు స్వాధీనం

దువ్వూరు, జూలై 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రెండు గ్రామాలలో పోలీస్ సిబ్బందిచే దాడులు నిర్వహించి మధ్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. మనేరాంపల్లె గ్రామంలో పల్లె రామిరెడ్డి అనే వ్యక్తి మద్యం సీసాలు విక్రయిస్తుండగా అతని వద్ద నుంచి 16మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని, అలాగే ఇడమడక గ్రామంలో ముద్దం రామ్మోహన్ అనే వ్యక్తి నుంచి 20మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిరువురిని ఎక్సైజ్ చట్టం ప్రకారం వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనదారునికి గాయాలు

ముద్దనూరు. జూలై 22. ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ సమీపంలోనీ కడప తాడిపత్రి జాతీయ రహదారిలో ఆదోని మండలానికి చెందిన తలారి నాగరాజు 32 సంవత్సరాలు తన ద్విచక్ర వాహనంలో కడప వైపు నుంచి ముద్దనూరు వైపు వస్తుండగా సోమవారం రాత్రి

చెక్కభజన కళాకారునికి సన్మానం

ముద్దనూరు,జులై 22, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమందికి జీవనోపాధి కల్పించి తన శక్తి సామర్థ్యాలను కళల కోసమే అహర్నిశలు శ్రమించి వందల సంఖ్యలో శిష్యులను తయారు చేసుకుని దేశ విదేశాలలో కూడా కోలాటం చెక్కభజనలతో జానపద గీతాలు ఆలపించి వేలకొద్దీ కార్యక్రమాలను నిర్వహించిన ఉత్తమ కళాకారుల పురస్కార అవార్డు గ్రహీత సగిలి పుల్లయ్య మంగళవారం ముద్దనూరుకు వచ్చిన సందర్భంగా మిద్దె పాములేటి ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డప్పు చర్మకారుల రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణం, ఏపీ ఎమ్మార్పీఎస్ ప్రొద్దుటూరు మాజీ మండల అధ్యక్షులు నరసింహులు, మండల కార్యదర్శి రామసుబ్బయ్య, భజన గురువు పి మోహన్, అసిత్తు ,జగదీష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**తంబళ్లపల్లె జూలై 22 ప్రభాతవార్త ఃఃః

ప్రచారంలో దూసుకుపోతున్న కే,వీ సుబ్బారావు

ఆర్యవైశ్యులు అందరూ ఓటు వేసి తమను భారీ మెజార్టీగా గెలిపించాలి... బాలాజీ గ్రూప్ యం.డి కే.వీ సుబ్బారావు

బద్వేల్ అర్బన్ జూలై 22 ప్రభాతవార్త :

బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సంఘం అమ్మవారి శాల కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కే,వీ సుబ్బారావు పలువురు మాజీ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, మాజీ కమిటీ సభ్యులు తో కలిసి నెల్లూరు రోడ్డులో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టారు, ఎన్నికల ప్రచారంలో భాగంగా పలువురు ఆర్యవైశ్యులు కె,వి సుబ్బారావు కు ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలలతో బ్రహ్మరథం పట్టారు, ఈ సందర్భంగా బాలాజీ గ్రూప్ ఎండి కె.వి సుబ్బారావు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా అమ్మవారి సేవలో ఉంటూ పలువురు ఆర్యవైశ్యుల సహాయ సహకారాలతో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని కావున మరోసారి అమ్మవారి శాల అధ్యక్షులుగా ఆర్యవైశ్యులు అందరూ ఓట్లు వేసి వేయించి గెలిపిస్తే మరోసారి కూడా వాసవి మాత ఆశీస్సులతో అమ్మవారిశాల అభివృద్ధి చేయడమే కాకుండా నిరుపేద వైశ్యులకు వడ్డీ లేని రుణాలు, మరియు వాసవి ఏసీ కళ్యాణమండపం, వాసవి హాస్పిటల్ ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు కావున ఆర్యవైశ్యులందరూ మరోసారి ఆదరించి తమకు ఓటు వేసి వేయించి గెలిపించాలని పలువురిని అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పి,వి,ఎన్ ప్రసాద్, అవోప సెక్రటరీ సి,వి నాగేశ్వరరావు, జొన్నలగడ్డ సుధాకర్, కొలిశెట్టి నాగరాజ, వైభవ్ ప్రసాద్, మునగా చలమయ్య, మాలేపాటి సురేష్ బాబు, దర్శి వెంకటేశ్వర్లు, పబ్బతి సత్యనారాయణ, పెసల నాగరాజా చాటకొండు వెంకటసుబ్బయ్య, కొలిశెట్టి కృష్ణయ్య,కనిశెట్టి రమేష్, సముద్రాల వెంకటేశ్వర్లు, పబ్బతి సత్యనారాయణ, చిన్ని శ్రీనివాసులు, కొలిశెట్టి మధు , దుద్యాల సత్యం, యల్లనూరు వెంకటరమణ, పసుపుల రవిశంకర్ ఉరిమి సుబ్బారావుతో పాటు మాజీ కమిటీ సభ్యులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

అమ్మవారి శాల అధ్యక్షులుగా నామినేషన్ దాఖలు చేసిన కొండపల్లి చిన్న సుబ్బారావు

బద్వేల్ అర్బన్ జూలై 22 ప్రభాతవార్త :

యోగి వేమన యూనివర్సిటీ ఈసీ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కమిటీ అధ్యక్షులుగా నామినేషన్లు దాఖలు చేశారు, కొండపల్లి చిన్న సుబ్బారావు మంగళవారం ఉదయం మహాత్మా గాంధీజీ కాంస్య విగ్రహానికి పలువురు మాజీ కమిటీ సభ్యులు, నాయకులు ఆర్యవైశ్య ప్రముఖులతో కలిసి పులమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం అక్కడి నుండి భారీ ర్యాలీగా వెళ్లి వాసవి కన్యకా పరమేశ్వరుని దర్శించుకుని అనంతరం నామినేషన్ల పత్రాలను ఎన్నికల అధికారులు చింతకుంట చెన్నకృష్ణ,తులసి సుబ్రహ్మణ్యం, అయ్యప్ప రమణయ్య, చాటకొండు వెంకట సుబ్బారావు, కొలిశెట్టి శివప్రసాదులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో కోదండ రామస్వామి దేవాలయం అధ్యక్షులు పేర్ల జనార్దన్ రావు, సగల గోవిందస్వామి, చెక్కా సుధాకర్, దిండుకుర్తి సుబ్బరాయుడు, భూపాలం నాగరాజారావు, వెంకటేశ్వర్లు కొలిశెట్టి సుబ్బారావు, చుండూరు వెంకటసుబ్బయ్య, బెస్తమల్ల సునీల్ కుమార్, గుబ్బా వెంకటేశ్వర్లు, పార్థసారధి తోపాటు పలువురు మాజీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో కొండపల్లి సుబ్బారావు :

మంగళవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులుగా నామినేషన్ దాఖలు చేసిన యోగివేమన యూనివర్సిటీ ఈసీ నెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు సాయంత్రం పలువురు మాజీ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య నాయకులు, ప్రముఖులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు, వారికి అడుగడుగున పలువురు ఆర్యవైశ్యులు ఆహ్వానం పలికి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు అందరూ తమను ఆదరించి ఓట్లు వేసి వేయించి గెలిపించాలని పలువురిని అభ్యర్థించారు, తాము అధ్యక్షులుగా గతంలో అమ్మవారి శాల అభివృద్ధి ధ్యేయంగా ఎంతగానో కృషి చేశామన్నారు, గతంలో అమ్మవారికి బంగారు చిర, అమ్మవారిశాలలో లిఫ్ట్, 102 వెండి కలశములు, అమ్మవారి ఊరేగింపు పల్లకి, వెండి పీఠము, ముత్యాల చిరతో పాటు అనేక రకాల అభివృద్ధి చేశామన్నారు, మరోసారి అవకాశం ఇస్తే ఆర్యవైశ్యులు అందరికీ ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వారికి అందుబాటులో ఉంటానంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు, ఆర్యవైశ్యులకు వృద్ధాశ్రమం, వాసవి అమ్మవారికి బంగారు కలశం బిందె, నూతన వాసవి కళ్యాణ మండపం, మరి ఎన్నో సేవ కార్యక్రమాలు తాము చేపడతామని కావున ప్రతి ఒక్కరు కూడా తమను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని పలువురు ఆర్యవైశ్య ఓటర్లను వారు డోర్ టు డోర్ కాన్వాసులో అభ్యర్థించారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టండి

టీడీపీ మాజీ ఇంఛార్జి డాక్టర్ జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి

ప్రొద్దుటూరు జూలై 22 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గం లో ప్రజలకు అత్యంత అవసరమైన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన నేరుగా కలిసి ప్రొద్దుటూరు అభివృద్ధి పనులపై చర్చించారు ఈ సందర్భంగా ప్రొద్దుటూరు ప్రజలకు అత్యంత అవసరమైన కూరగాయల మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు తాగునీటి సరఫరా కోసం 52 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పైపులైను లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న పరిస్థితులలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పైపులైన్ల నిర్మాణం పనులు చేపట్టడం ద్వారా ప్రజలందరికీ స్వచ్ఛమైన మంచినీటిని అందించే అవకాశం ఉందని విజ్ఞప్తి చేశారు మురిగినీటి పారిశుద్ధ్య వ్యవస్థ పొద్దుటూరు పట్టణంలో సక్రమంగా లేకపోవడంతో చిన్నపాటి వర్షం కురిసిన మురికి నీలంతా రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో వీటి కోసం మరో 163 కోట్ల రూపాయల వ్యయంతో 8.87 కిలోమీటర్ల పొడవైన సిమెంట్ కాంక్రీట్ కాలువలు 24 ఎమ్మెల్సీ సామర్థంతో మురుగునీటి పారిశుధ్య కేంద్రం కూడా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు మున్సిపల్ పరిధిలోని ఐదు ప్రధాన కాలువలనుంచి ప్రవహిస్తున్న మురికినీరు మండల పరిధిలోని గ్రామాలలో పంట పొలాలను తీవ్రంగా దెబ్బతిస్తున్నట్లు ఆయన దృష్టికి తెచ్చారు ఈ పరిస్థితిని సీవరేజి ట్రీట్మెంట్ ప్యాంటు ఏర్పాటు చేయడం ద్వారా పరిష్కరించవచ్చని తెలిపారు ప్రొద్దుటూరు రామేశ్వరం నుండి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం మరియు స్టీల్ ప్లాంట్, కొత్తగా నిర్మిస్తున్న హౌసింగ్ కాలనీ లకు సౌకర్యవంతంగా ఉండేందుకు పెన్నా నదిపై హై లెవెల్ వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

డ్రోన్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోండి

సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.

పులివెందుల,జూలై 22, ప్రభాత వార్త:

రైతులు అందరూ డ్రోన్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం పులివెందుల మండలంలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు డ్రోన్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు పురుగు మందులు పిచికారి చేసుకున్నట్లయితే ఖర్చులు ఆదా అవుతాయని అదేవిధంగా పెట్టుబడి తగ్గుతుందని రైతులకు సూచించారు. అనంతరం స్థానిక మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఈ క్రాప్ నమోదు గురించి అదే విధంగా వాతావరణ ఆధారిత మరియు దిగుబడి ఆధారిత భీమాల గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రైతులకు ఉచితంగా కందులు మినీ కిట్స్ పంపిణీ చేశారు. అదే విధంగా రానున్న కాలంలో రైతులకు ఇచ్చే వివిధ రకాల యాంత్రికరణ పనిముట్ల వివరాల గురించి తెలిపారు. అనంతరం స్థానిక గ్రామంలోని అరటిపంటను మరియు కూరగాయల పంటలను అధికారులు పరిశీలించారు. వాటికి వచ్చే వివిధ రకాల తెగుళ్లు వాటి నివారణ సస్యరక్షణ పద్ధతుల గురించి రైతులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కుమారస్వామి వారి కళ్యానోత్సవం

రామసముద్రం జులై 22 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని దిగువపేటలో వెలిసిన శ్రీచంద్రశేఖర స్వామి ఆలయాన్ని సర్వంగ సుందరంగా విద్యుత్ దీపాలంకరణ, పచ్చని తోరణాలతో అలంకరించి ముస్తాబు చేశారు. ఉదయమే ఆలయ అర్చకులు ఆలయాన్ని శుద్ధి చేసి స్వామి వారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి పలు రకాల పుష్పాలతో అలంకరణ చేసి భక్తులకు దర్శనం బాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి ఆలయంలో వెలిసిన శ్రీవల్లి దేవసేన కుమారస్వామి వారికి ఆలయ అర్చకులు బాలా స్వామి, రవికుమార్ స్వామివార్లను పుష్పాలతో అలంకరణ చేసి పట్టు వస్త్రాలు కట్టి తలంబ్రాలు పోసి వేదమంత్రాలతో కళ్యానోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీవల్లి దేవసేన కుమార స్వామి వారి కళ్యానోత్సవం తిలకించడానికి మండలం ప్రజలు కాకుండా కర్ణాటక, తమిళనాడు నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి ఉభయ దారులు గబ్బురి శ్రీవల్లి గబ్బురి సురేష్ బాబు వారిచే భక్తులకు అన్నదానం నిర్వహించారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

రాజంపేట, జూలై 22 ప్రభాతవార్త:

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. మంగళవారం మీ సంక్షేమం మా బాధ్యత అంటూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గాంధీనగర్ లో పర్యటించారు. కూచివారిపల్లె ఎంపీటీసీ ఖాదర్ బి, వాళ్లకి టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలతో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి రమణ, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి, ముళ్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,దాసరి కళాధర్, పరశురాం నాయుడు, వెంకటేష్ నాయుడు, సురేంద్ర నాయుడు పాల్గొన్నారు.

రక్తదానంలో మహిళల పాత్ర గొప్పది

రక్తదానం చేస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :

రక్తదానంలో మహిళల పాత్ర గొప్పదంటూ గ్రామజ్యోతి సొసైటి వ్యవస్తాపకురాలు సుబద్ర, జేబీవిఎస్ వ్యవస్థాపకులు అశోక్‌లు తెలిపారు. కడప, అన్నమయ్య జిల్లా స్వచ్ఛందసంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్త వారోత్సవాల రెండవ వార్సికోత్సవ వేడుకల్లో మూడవ రోజు గ్రామజ్యోతి సోసైటి ఆధ్వర్యంలో మదనపల్లె హార్సిలీహిల్స్ నర్సింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో 25మంది మహిళలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగిందన్నారు. రక్తదానం జీవితదాయకమైన అనుగ్రహం మహిళలు కూడా పాల్గొనడం గొప్ప విషయం అన్నారు. రెడ్‌క్రాస్ సెక్రటరీ డాక్టర్ జగదీష్, ప్రిన్సిపాల్ నజీమా మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు సమాజానికి రక్తదానం ద్వారా తమ సేవలు అందించగలరన్నారు. మహిళల్లో రక్తదాన విషయంపై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బ్లెడ్‌బ్యాంక్ సిబ్బంది, కళాశాల సిబ్బంది హిమబిందు, పుష్పలత, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

అన్నా కాంటీన్‌కు 2 లక్షయలు విరాళం ఇచ్చిన మంత్రి సోదరుడు

లక్ష్మీప్రసాద్ రెడ్డి

నారాయణ నెల్లూరులో కేంద్ర బృందం పర్యటన

పెనగలూరు జూలై 22 ప్రభాతవార్త

మండలంలోని నారాయణ నెల్లూరు గ్రామ పంచాయతీలో కేంద్ర బృందం పర్యటించింది. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ కార్యక్రమంలో భాగంగా రెండు అంగన్వాడి కేంద్రాలు ఒక ఎలిమెంటరీ పాఠశాల, హెల్త్ సెంటర్, చెత్త సేకరణ కేంద్రాలను తనిఖీ చేశారు. అలాగే కొన్ని కుటుంబాల వ్యక్తిగత మరుగుదొడ్లను కూడా పరిశీలించారు. అనిచోట్ల పరిశుభ్రత కార్యక్రమం సరిగా లేదని దానిపైన ప్రజలకు సరైన అవగాహన కల్పించలేదని ఈ సందర్భంగా అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించిన దాఖలాలు లేవని ఈ సందర్భంగా స్పష్టంగా తెలుస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు మినహా మిగిలిన వారు లేకపోవడంతో మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే టైపిస్టు అన్నితానై కేంద్ర బృందానికి సహకరిస్తూ ఉండిపోయారు. ఈ విషయం పైన కూడా సంబంధిత అధికారులు లేకుండా శాఖలకు సంబంధంలేని తపిస్తూ ఇలా అధికారులకు సమాధానం చెప్పడం పట్ల కూడా వారు అసహనం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సెంట్రల్ శానిటేషన్ టీం సభ్యుడు ఎం సుబ్బరాయుడు స్వచ్ఛభారత్ గ్రామీణ కన్సల్టెంట్ బి మద్దిలేటి గ్రామ సర్పంచ్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యం స్వామికి వైభవంగా కావిల్ల పండగ ఉత్సవం

రామసముద్రం జులై 22 ప్రభాతవార్త

మండలంలో ని పెద్దకురపల్లి గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డివారిపల్లి, మట్లవారిపల్లె గ్రామంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో కావిల్ల పండగ వైభవంగా నిర్వహించారు.గ్రామస్తులు ఉపవాస దీక్షతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు వస్త్రాలు ధరించి కావిల్లును పూజించి కేరళ వాయిద్యాలనడుమ హరోహర హరోహర అంటూ స్వామి వారిని దీక్షించి గ్రామాల నుంచి తమిళనాడులోని తిరుత్తని కి బయలుదేరి వెళ్లి అక్కడ ముడుపులు చెల్లిస్తారు. కావల్లి లతో హరోంహర, హరోంహర అంటూ గ్రామోత్సవం నిర్వహించారు.ఈ వేడుకను చూసేందుకు బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని పలు గ్రామాల్లో కావిల్ల పండుగ ఘనంగా నిర్వహించారు.

బలిజ సంఘం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తాం

వేంపల్లె: జూలై 22 (ప్రభాత వార్త):

బలిజ సంఘం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు బలిజ సంఘం అధ్యక్షులు నంభూరి కుళాయప్ప, కటిక చంద్ర శేఖర్ లు పేర్కొన్నారు. శ్రీ శ్రీ గౌరిదేవి బలిజ సంఘం అధ్యక్షులుగా వీరు సంఘం విజయవంతమైన కార్యక్రమాలు నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. సంఘం వృద్ధి కొరకు అనేక ప్రణాళికలు చేసుకుని ముందుకు నడిపించారు. దీంతో గౌరిదేవి బలిజ సంఘం సభ్యులు వారిని ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండవ సారి గౌరిదేవి బలిజ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. బలిజ సంఘం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తామని వారు తెలిపారు.

పై ఆప్రాక్సిమేషన్ దినోత్సవం

కడప జులై .22 ప్రభాతవార్త:

కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజ్‌లో పై ఆప్రాక్సిమేషన్ డే నిర్వహించారు. జూలై 22 వ తేదీని (22/7) భిన్నం యొక్క విస్తృతంగా ఆమోదించబడిన అంచనా మరియు కచ్చితమైన విలువను కనుగొనడానికి కృషి చేసిన ముఖ్యమైన రోజుగా భావిస్తారు. భారతీయ గణిత శాస్త్రజ్ఞులు మాధవ మరియు ఆర్యభట్ట యొక్క ఖచ్చితమైన విలువను కనుగొనడంలో చాలా ముఖ్యమైన కృషి చేశారు. ఆయన బలిపీఠాలు వంటి మతపరమైన నిర్మాణాలను సులభతరం చేయడానికి గణిత గణనలను ఉపయోగించారు. పై దినోత్సవం గణితాన్ని మరియు యొక్క ఆకర్షణీయమైన లక్షణాలను జరుపుకోవడానికి ఒక ఆహ్లాదకరమైన మార్గాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి మాట్లాడుతూ ఇది గణిత ఔత్సాహికులు, విద్యావేత్తలు మరియు విద్యార్థులకు ఈ ప్రాథమిక స్థిరాంకం యొక్క ప్రాముఖ్యతను మరియు జ్యామితి, త్రికోణమితి, కాలిక్యులస్ మరియు భౌతిక శాస్త్రం వంటి వివిధ రంగాలలో దాని అనువర్తనాలను అభినందించడానికి అవకాశాన్ని అందిస్తుంది. అనేక ఆకారాల వైశాల్యం మరియు వాల్యూమ్‌ను లెక్కించడానికి పై చాలా ముఖ్యమైనది, ఇది లేకుండా అనేక త్రికోణమితి మరియు రేఖాగణిత పనులు సాధ్యం కాదని రుజువు చేస్తుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పై క్విజ్ పోటీలు, అక్షరమాల తదితర అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ గా డాక్టర్ బీ వీర శంకర్, జ్యోస్న , కన్వీనర్ డాక్టర్ రామచంద్ర రెడ్డి, మేరీ జాస్మిన్, బోధన్ మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు కావు

పెద్దమండెం జూలై 22 ప్రభాతవార్త

వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని పక్క ఆధారాలతోనే అరెస్టు చేశారని మండల మాజీ టిడిపి అధ్యక్షుడు సిద్దవరం ప్రసాద్ అన్నారు. గత ప్రభుత్వం లిక్కర్ స్కామ్‌లో కోట్లు దారి మళ్లించారని గ్రహించి వాటిపై విచారణ చేపట్టిన సెట్ ఆధారంతోనే కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే పలువురు అధికారులు గోవిందప్ప ధనుంజయ రెడ్డి కృష్ణ మోహన్ రెడ్డి ని అరెస్టు చేసి జైల్లో పెట్టిన విషయం తెలిసిందే. జగన్ నమ్ముకుంటే జైలుకు వెళ్లడం ఖాయమని ఇప్పటికే జగన్ మాటలు విన్న ఐపీఎస్ ఐఏఎస్ అధికారులు కేసుల పాలయ్యారన్నారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాన్ని గ్రహించాలని ప్రజలను కోరారు.

మైనరుతో లైంగిక సంబంధంతో వివాహము ఫోక్సో చట్టం రక్షించదు

(ఫోక్సో చట్టం క్రింద నిందితునికి పదేళ్ళు జైలు శిక్ష-మద్రాసు హైకోర్టు)

బద్వేలు లీగల్, జూలై 22 ప్రభాతవార్త :

మైనరు బాలికతో లైంగిక నేరానికి పాల్పడితే ఆమెను వివాహం చేసుకున్నప్పటికీ ఫోక్సో చట్టం క్రింద నిందితుడికి ఏలాంటి రక్షణ ఉండదని, శిక్ష తప్పనిసరి అని మద్రాసు హైకోర్టు దర్మాసనం తీర్పును వెలువరించింది. 22 ఏళ్ళ యువకుడు 17 ఏళ్ళ మైనరు బాలికతో లైంగిక సంబంధం పెట్టుకున్న వ్యాజ్యమును విచారించిన ఓ వ్యాజ్యములో నిందితుడికి పదేళ్ళ సాధారణ జైలు శిక్షను విధిస్తూ ఈ తీర్పును వెలువరించింది. బాధితురాలు గర్భవతి అని, ఆమెను చూసుకోవడానికి పెద్దలు ఎవరూ లేరని శిక్షను తగ్గించాలని నిందితుడు చేసిన అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. కోర్టులో విచారణ సమయంలోనే బాలిక అతనికి భార్యగా మారింది. నిందితుడు బాధితురాలిని తరువాత పెళ్ళి చేసుకోవడం వలన ఆమె బాల్యములో చేసిన నేరానికి విముక్తి కలగదని, అలాంటి రక్షణను అంగీకరిస్తే ఫోక్సో చట్టం ఉద్దేశ్యమే దెబ్బతింటుందని ధర్మాసనం పేర్కొనింది. ఈ వ్యాజ్యములో నిందితుడు బాధితురాలైన బాలిక ఇరువురూ ప్రేమించుకుని ఇద్దరూ కలిసి కర్ణాటకలోని మైసూరు ప్రాంతానికి పారిపోగా బాధితురాలి తల్లిదండ్రులు మిస్సింగ్ కేసు పెట్టడంతో తిరిగి స్వస్థలానికి చేరుకోగా కేసు విచారణలో భాగంగా నిందితుడు తనతో లైంగిక సంబంధం పెట్టుకున్నాడని బాధితురాలు పోలీసులకు వెల్లడి చేసింది. ఈ ఘటన జరిగిన సమయంలో బాధితురాలు మైనరు అని ధర్మాసనం పేర్కొంటూ ఫోక్సో చట్ట ప్రకారం బాధితురాలు మైనరు కావడంతో ఆమె లైంగిక చర్యకు సమ్మతించినప్పటికీ దానిని చట్టబద్ధ సమ్మతిగా పరిగణించలేమని ధర్మాసనం నిందితుడికి పదేళ్ళ జైలు శిక్షను ఖరారు చేస్తూ ఈ తీర్పును వెలువరించింది. (విజయ్ కుమార్ ఎదిరి స్టేట్ ఆఫ్ మద్రాస్ సిఆర్ఎల్ఎ నెం.56/2023, 368/2025)

వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందలి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

కడప జిల్లా

పోరుమామిళ్ళ, జమ్మలమడుగు, చెన్నూరు, కొండాపురం, ఎర్రగుంట్ల రూరల్, గోపవరం, అట్లూరు, సికెదిన్నె, కడపక్రైమ్

అన్నమయ్య జిల్లా

వాయల్పాడు, రైల్వేకోడూరు, వీరబల్లి, రాయచోటి, నందలూరు, కలకడ

ఇంటర్వ్యూ తేది : 24.07.2025

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086